ధోబీఘాట్ స్థలం పరిశీలన..

మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాశ్

దుండిగల్, ఫిబ్రవరి 27: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్, భగత్‌సింగ్ నగర్‌లోని ధోబీ ఘాట్ స్థలా న్ని మల్కాజిగిరి ఆర్డీవో శ్యాం ప్రకాశ్ గు రువారం పరిశీలించారు. చింతల్ భగత్ సింగ్‌నగర్‌లోని సర్వే నంబర్ 155 పగుళ్ల చెరువులోని 2 ఎక రాల 39 గుంటల ప్ర భుత్వ స్థలంపై కన్నే సిన అక్రమార్కులు, దానిని ఆక్రమించి సుమారు 17 నిర్మాణాలు చేపట్టారు. ఇదే విషయమై గత ఎడాది డిసెంబర్ 4న ' కన్నేశార కొట్టేసారా ' పేరుతో అదే నెల 12న సర్కారు స్థలం స్వాహా పేరిట 'న మస్తే తె లంగాణ'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అయితే స్థానిక మండల తహసీల్దార్ అధికారులు స్థలం సర్వే పేరి ట కాలయాపన చేస్తూ వస్తు న్నారు. ఇటీవల ఈ భూకబ్జా విషయమై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు అంద డం తో పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యం లో బుధవారం మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాం ప్రకాశ్ సర్వే నంబర్ 155 , చింతల్ భగత్ సింగ్‌నగర్లోని దోబీ ఘాట్ భూము లను కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్, సర్వేయర్ జ్యోతితో కలిసి పరిశీలించారు. ఇందుకు సంబంధించిన నివేదికను త్వరితగతిన అందజేయాలని ఆర్డీవో కిందిస్థాయి అధి కారులకు సూచించినట్టు సమాచారం. అయితే ధోబీ ఘాట్ స్థలం కబ్జాలో స్థానిక అధికార పార్టీనేతల ప్రమేయం ఉండడం తోపాటు ధోబీఘాట్ సంక్షేమ సం ఘం ప్రతినిధుల చేతులు ఉన్నట్టు తెలుస్తుంది.

గండి మైసమ్మ -దుండిగల్ లో...

అనంతరం ఆర్డీఓ శ్యాం ప్రకాశ్ గండి మైసమ్మ దుండిగల్ మండలం , డీ పోచంపల్లి పరిధిలోని సర్వేనంబర్-120 ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను పరిశీలించారు. భూ కబ్జా లను తొలగించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. తాము గురువా రం పరిశీలించిన భూ ఆక్రమణలను జిల్లా అదనపు కలెక్టర్ సురేందర్ రెడ్డి 2 రోజుల్లో పర్యటించి పరిశీలిస్తారని తెలి పారు. ఆయన నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

క్రీడలపై ఆసక్తిని పెంచుకోండి..

ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27 : శారీ రక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, విద్యార్థులు, యువకులు చదువు తోపాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకో వాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందాడి శ్రీనివాస రావులు ప్రా రంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత చెడు వ్యస నాలకు బానిస కావద్దని క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని సూ చించారు. క్రీడా పోటీల్లో పాల్గొన్నప్పుడు క్రీడాకారుడి సత్తా వెలుగులోకి వస్తుందన్నా రు. నిత్యసాధన తోనే గొప్ప క్రీడాకారునిగా ఎదగవచ్చన్నారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు నియో జకవర్గంలో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. స్పోర్ట్స్‌మీట్‌ను నిర్వహి స్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేశ్‌రాయ్, పాత్కూరి గోపి, నారాయణరాజు, సాయి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నేడు పార్కుల పరిశీలన

పార్కుల్లో ప్రజా సమస్యలు తెలుసుకు నేందుకు... డివిజన్ పరిధిలోని పార్కులను ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించనున్నట్లు కేపీ హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ శ్రీనివాసరావు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం ఉ దయం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధి లోని మలేషియన్ టౌన్‌షిప్ వెనకాల ఉన్న పార్కు, కాలనీ 5వ ఫేజ్ , కాలనీ 4వ ఫేజ్

కేపీహెచ్‌బీ కాలనీలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో టీంను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు, చిత్రం కార్పొరేటర్ శ్రీనివాసరావు

పార్కులను ఎమ్మెల్యే పరిశీలించినట్లు తెలి పారు. ఆయా కాలనీల ప్రజలు... పార్కుల్లో ఎదుర్కొంటు న్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిపరి ష్కరించనున్నట్లు తెలిపారు.

సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలి..

ఆస్తి పన్ను వసూలు తీరును పరిశీలిస్తున్న దుండిగల్ డీసీ వెంకటేశ్వర నాయక్

దుండిగల్, ఫిబ్రవరి 27: సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తో డ్పాటు అందించాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఆస్తి పన్ను వసూలు తీరును ఆ యన గురువారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్న బకా యి దారుల వద్దకు వెళ్లి ఆస్తిపన్ను చెల్లించా లని కోరారు. లేనిపక్షంలో మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు చేపడతామన్నారు. అదేవి ధంగా అండర్ అసెస్మెంట్, ఆన్ అసెస్మెంట్ ప్రాపర్టీ ఏవైనా ఉంటే వెంటనే గుర్తించి ఆస్తి పన్ను విధించాలని సిబ్బందికి సూచించారు. గృహ యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని సూచించిన ఆయన కిరాణా షా పులు నిర్వాహకులు హోటల్ రెస్టారెంట్ల ని ర్వాహకులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసు కోవాలన్నారు. రెవెన్యూ అధికారి ప్రభాకర్, పలువురు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఇలా సీజ్..అలా బకాయి చెల్లింపు

యూసుఫ్‌గూడలో కార్ఖానా సీజ్ చేసిన అధికారులు..

వెంటనే పాత బకాయి రూ. 10 లక్షలు చెల్లించిన యజమాని..

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 27: ఆస్తిపన్ను వసూలును అధికారులు వేగవంతం చేస్తు న్నారు. ఈ ఏడాది చెల్లింపులకు మార్చి 31 తో గడువు ముగియనుండడంతో జీహెచ్ఎంసీ అధికారులు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలులో వేగం పెంచారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో నెల రోజులే సమయం ఉండడంతో నిర్దేశిత లక్ష్యాన్ని చేరేందుకు దూకుడు పెంచారు. గురు వారం యూసుఫ్‌గూడ సర్కిల్ ఎర్రగడ్డలో రూ.10 లక్షలకు పైగా ప్రాపర్టీ ట్యాక్స్ బకాయి వున్న ఓ కార్ఖానాను ఏఎంసీలు కమల్, బాల రాజ్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం, బిల్ కలెక్టర్ షేక్ మొయిన్ సంబంధిత సంస్థకు తాళం వేశారు.దీంతో యజమాని దిగివచ్చి పాత బకాయితో పాటు ఈ ఏడాదికి సంబంధించిన ప్రాపర్టీ ట్యాక్స్ మొత్తం చెల్లించినట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ లోని యూసుఫ్‌గూడ, రహ్మత్ నగర్, వెంగళరావు నగర్, బోరబండ, ఎర్రగడ్డ వార్డులలో 9 డాకెట్స్ గా ఆస్తి పన్ను వసూలు ను ముమ్మరం చేస్తున్నారు.గడువు లోపు బకాయిలు చెల్లించని వారి ఆస్తులు జప్తు చేస్తామని డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా హెచ్చరించారు. ఆస్తిపన్ను సకా లంలో చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలని కోరారు.

జీహెచ్ఎంసీ అధికారులకు రూ.10 లక్షల ఆస్తిపన్ను చెక్కును అందజేస్తున్న యజమానులు

యువకుడి రిమాండ్

ఘట్‌కేసర్ : గంజాయి మత్తులో ఐదేండ్ల చిన్నారిపట్ల అసభ్యక రంగా ప్రవర్తించిన ఓ యువకున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం కథ నం ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణానికి చెంది న కావటి శ్రీధర్ ఇంటి ముందు ఆడు కుంటున్న ఓ బాలిక (5)కు మాయమా టలు చెప్పి స్థానికంగా ఉన్న చెట్లపొదల్లోకి తీసుకె ళ్లాడు. దుస్తు లు విప్పి అసభ్యంగా ప్రవర్తించ డంతో బాలిక కేకలు వేసింది. దీంతో స్థాని కు లు గమనించి ఆ యువకుడిని పట్టుకుని దే హ శుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 27: ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలబడిన వాహనాన్ని ర్యాష్ డ్రైవిం గ్‌తో వచ్చిన కారు ఢీకొట్టడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆనంద్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వి.నాగరాజు(27) అనే యువకుడు ప్రైవేటు సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తుం టాడు. ఈనెల 24న బంజారాహిల్స్ మీదుగా శ్రీనగర్ కాలనీ వైపునకు బైక్ మీద వెళ్తుండగా సిగ్నల్ వద్ద ఆగాడు. అదే సమయంలో ఎడమవైపునుంచి వేగంగా వచ్చిన కారు నాగరాజు బైక్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రిలో చేర్చగా మెడ ఎముక విరిగి నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఈమేరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అఖండ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

ఘట్‌కేసర్‌లో అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27: శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారి31వ అఖండ జ్యోతి యాత్ర గురువారం సాయంత్రం ఘట్‌కేసర్‌కు చేరుకుంది. మహాశివరాత్రి పర్వ దినాన నగరంలోని యాదగిరి భవన్ నుంచి ప్రారంభమైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి అఖం డ యాత్ర ఘట్‌కేసర్ చేరుకోవటంతో స్థానిక నాయకులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికి మంగళనీరాజనాలను సమర్పించారు. 12 అడుగుల ఎత్తుతో శ్రీ స్వామి వారు అమ్మవారల ప్రతిమలతో దేదీప్యమానమైన దీపకాంతులతో సుర్వాంగ సుందరంగా ఆలంకరింపబడిన దివ్య పుష్పరథంపై వచ్చిన స్వామి వారికి ఘనంగా పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పర శురాం, ఎస్సై ప్రభాకర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్మా రెడ్డి, మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల చదువుకు లయన్స్ క్లబ్ చేయూత..

మాదాపూర్, ఫిబ్రవరి 27: విద్యలో రాణిస్తున్న చిన్నారుల చదువులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ రూ.20 వేలను చేయూతగా అందించింది. చందానగ ర్‌లో నివాసం ఉంటున్న నసీ మకు చెందిన ఇద్దరు చిన్నారులు స్థానిక పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్నారు. విద్యలో రాణి స్తున్న ఆ చిన్నారులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ అండగా నిలిచి చేయూతను అందించింది. ఈ సంద ర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ మాట్లా డుతూ.. చదువులో రాణిస్తున్న చిన్నారులకు తమ క్లబ్ చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి, మారం ప్రసాద్, సింగదసరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈడీ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేసి తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 24వ తేదీలోగా తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవాలని సూచించారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

అమీర్ పేట్, ఫిబ్రవరి 27: సనత్ నగర్ డివిజన్ లో రూ.78 లక్షల వ్యయంతో చేపడు తున్న రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. జెక్ కాలనీలో రూ.58 లక్షలు, సనత్ నగర్ బస్ టెర్మినల్ సమీపంలోని ఫరాష హోటల్ నుంచి ఫ్లై ఓవర్ కింది వరకు రూ.19.80 లక్షలతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు ఆయా కాలనీ లకు చెందిన ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనత్ నగర్ డివిజన్ లో గత దశాబ్ద కాలంలో వందల కోట్ల నిధులు వెచ్చించి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గత బీఆర్ ఎస్ హయాంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేయూత వల్లే డివిజన్ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెక్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డీఆర్ఎస్ చందుతోపాటు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు పురుమాని మల్లారెడ్డి, ఖలీల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి జాగరణ.. క్రికెట్ పోటీలు

బాలానగర్, ఫిబ్రవరి 27 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నా రు. గురువారం ఫతేనగర్ డివిజన్, భగత్ సింగ్ పార్కులో క్రికెట్ పోటీల్లో విజయం సాధిం చిన క్రికెట్ టీం సభ్యులకు జ్ఞాపికను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివరాత్రి రోజున జాగరణ సమయంలో సమయాన్ని వృథా చేయ కుండా క్రికెట్ పోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఉదయ్ ముదిరాజ్, సాయి నాథ్ గౌడ్, తేజ, శేఖర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

కలుషితనీటి సమస్యను పరిష్కరించాలి

అల్లాపూర్, ఫిబ్రవరి 27: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కలుషిత నీటి సమస్యను అరికట్టి, శుద్ధమైన తాగునీరును సరఫరా చేయాలని కార్పొరేటర్ సబియా బేగం జలమండలి అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని సెంట్రల్ అల్లాపూర్‌లో కలుషిత నీరు సరఫరా అవుతుందని, దీంతో తరచూ అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం సెంట్రల్ అల్లాపూర్ లో జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో, సిబ్బంది ద్వారా మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు.

సోమేశ్వరాలయంలో అన్నదానం

మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా , శేరి లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఈఓ విజయ భారతి, ఆలయ అర్చకులు సంగమేశ్, చెన్నం రాజు, భిక్షపతి, యాదగిరి, నారాయణ, నరేశ్ సింగ్, విజయందర్ రెడ్డి, గిరి, శివ కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27

విద్యకు 15 శాతం నిధులను కేటాయించాలి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని తల్లుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే కేటాయించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో గురువారం ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతిని ధులు మాట్లాడుతూ ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యారంగం చిన్నాభిన్నంగా తయారైందని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన సరిగా లేక విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

నాగరాజు(ఫైల్)

చర్లపల్లి, ఫిబ్రవరి 27:వ్యక్తి అదృశ్యమైన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టే షన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మల్లా పూర్‌లో నివాసముండే దేరంగుల నాగరాజు(49) స్థానికంగా మేస్త్రీ పనులు చేస్తున్నాడు. కొంత కాలంగా నాగరాజు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు వైద్యం చేయిస్తున్నారు. అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే నాగ రాజు గతనెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటికీ ఇంటికి రాకపోవడంతో అంతటా వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కాలనీల అభివృద్ధికి తోడ్పాటు..

మియాపూర్, ఫిబ్రవరి 27: కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మి యాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపా టి శ్రీకాంత్ అన్నారు. ప్రజలను భాగస్వా మ్యం చేస్తూ ముందుకు సాగాలని ఆయ న పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీ నూతన సంక్షే మ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌ను గురువారం ఆయన కార్యాలయంలో క లుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను ఆయన అభినందించారు. కాలనీలో డ్రైనేజీలు, తాగునీరు, అంతర్గ త రహదారులు, మెరుగైన విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధా న్యత అందిస్తానని, ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలి సూచిం చారు. సామాజికంగా కాలనీ ప్రజల్లో చైత న్యాన్ని నింపి అభివృద్ధి పనుల్లో భాగస్వా ములు అయ్యేలా చైతన్య పరచాలని కా ర్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఉదయ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మణ్, విక్ర మ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27 : వసంత నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవా రం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి ఓ ప్రకటన లో తెలిపారు. ఉదయం 11 నుంచి సా యంత్రం 4 గంటల వరకు భగత్ సింగ్ నగర్ కాలనీ, సర్దార్ పటేల్ నగర్ కాలనీ, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేస్, గోకుల్ ఫ్లాట్స్, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సర ఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ విని యోగదారులు గమనించి సహకరించా లని కోరారు.

2న ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27 : కూకట్‌పల్లి రాందేవరావ్ వైద్యశాలలో మార్చి 2న ఉచిత డెర్మటాలజీ, ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని వైద్యశాల సీఈఓ యోబు గురువారం ఓ ప్రకటనలో తెలి పారు. వైద్యశాల ప్రాంగణంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు స్వాతి, శ్రీహర్ష ల పర్యవేక్షణలో వైద్యసేవలు చేపడుతామని అన్నారు. ఈ క్యాంపులో చెవి, ముక్కు, గొంతు నొప్పు లతో పాటు అలర్జీ సమస్యలపై, చర్మ సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

ఏరోస్పేస్ ప్రధాన భూమికగా సైన్స్ ప్రదర్శన

గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ సైన్స్ దినోత్సవం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చి బౌలి స్టేడియంలో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మిస్సైల్స్ , అండ్ స్ట్రాట జిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ యు. రాజ బాబు, డీఆర్డీఎల్ డైరెక్టర్, ప్రముఖ శాస్త్రవేత్త జీఏ శ్రీనివాస మూర్తిలు పేర్కొన్నారు. గచ్చి బౌలి స్టేడియంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వివ రాలు వెల్లడించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవ లప్‌మెంట్ ఆర్గనైజేషన్ , ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా , కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ సంయుక్తంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సైన్స్ దినో త్సవ కార్యక్రమాన్ని శుక్రవారం కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ ఏరోస్పేస్ ఎగ్జిబిషన్ నిలుస్తుందని, ఇది దేశ వ్యాప్తంగా 20,000

జాతీయ సైన్స్ డే కార్యక్రమ వివరాలు వెల్ల డిస్తున్న మిస్సైల్స్, అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ యు.రాజబాబు, డీఆర్డీఎల్ డైరెక్టర్, ప్రముఖ శాస్త్రవేత్త జీఏ శ్రీనివాస మూర్తిలు

మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పించను న్నట్లు తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో అత్యా ధునిక , డిఫెన్స్ ఏరోస్పేస్ ఉత్పత్తులను ప్రద ర్శించే దాదాపు 200 స్టాల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. యువ శాస్త్రవేత్తల్లో ఉత్సు కతను రేకెత్తించడానికి, ఆవిష్కరణలపై వైపు ణ్యాన్ని పెంపొందించడానికి రూపొందించబ డిన ఈ ప్రదర్శన, రక్షణ, ఏరోస్పేస్‌లో భార తదేశం యొక్క పురోగతిని డ్రైవింగ్ చేస్తున్న గసాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసే ఏకైక అవకాశాన్ని యువకులకు అందిస్తుం దని తెలిపారు. స్వదేశీ రక్షణ, ఏరోస్పేస్ టెక్నా లజీలో భారతదేశంలో పెరుగుతున్న సామ ర్థ్యాలను ప్రదర్శిస్తూనే సైన్స్, టెక్నాలజీ, ఇంజ నీరింగ్ మరియు మ్యాథమేటిక్స్ వృత్తిని అభ్య సించేలా విద్యార్థులను ప్రోత్సహించడం దీని ప్రధాన లక్ష్యం అన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీ, రీసెర్చ్ సెంటర్ ఇమారత్, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ , మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్, భారత్ ఎలెక్ట్రానిక్ ఎలక్ట్రా నిక్స్ లిమిటెడ్, అనేక శాస్త్ర సాంకేతిక సంస్థలు, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , ఈవెంట్‌లో పాల్గొంటా యన్నారు. వివిధ పరిశ్రమలతో పాటు ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరా బాద్ , ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ వంటి విద్యా సంస్థలు కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనకు బస్సు ఏర్పాటు

నేరేడ్‌మెట్ : బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనను వీక్షించేందుకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 5 ప్రభుత్వ పాఠశాలలు విద్యా ర్థులు వీక్షించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బస్సులను ఏర్పా టుచేసి వారిని గురువారం పం పించారు. దీంతో విద్యార్థినీవిద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్ మేకల సునీతారాముయాదవ్, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, జేపీసీ వెంకన్న, మురుగేష్ పాల్గొన్నారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

దుండిగల్, ఫిబ్రవరి 27: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అక్